కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

శ్రీరస్తు

అన్నపూర్ణా స్తోత్రమ్ - భావార్థముతో

(శ్రీ శంకరాచార్య విరచిత)

శుభమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

Kiron Type Institute

శ్రీ అన్నపూర్ణేశ్వరీ అష్టకం జగద్ గురు ఆది శంకరాచార్యుల వారు అమ్మవారిని పొగుడుతూ వ్రాసినది. అన్నపూర్ణేశ్వరి హిందువులకు అన్నాన్ని అందించే ఒక దేవత. అన్నపూర్ణ అంటే కడుపునిండా ఆహారాన్ని పెట్టడం అని అర్థం.

"అన్నం పరబ్రహ్మ స్వరూపం. సకల ప్రాణికోటికి జీవనాధారం అన్నం. అన్నపూర్ణ రూపంలో అమ్మ రసపాత్రను ధరించి దర్శనమిస్తుంది. ఆదిభిక్షువైన మహాశివునికి భిక్షపెట్టిన తల్లి అన్నపూర్ణ. ప్రపంచ సృష్టి పోషకురాలు అమ్మ అనే అంతరార్థం ఆ అవతారికలో కనిపిస్తుంది. అమ్మ ధరించిన రసపాత్ర అక్షయ శుభాలను అందిస్తుంది. - అన్నపూర్ణను ధ్యానిస్తే మేధాశక్తి వృద్ధి చెందుతుంది. మధుర భాషణం, సమయస్ఫూర్తి వాక్శుద్ధి, వాక్సిద్ధి, భక్తిశ్రద్ధలు, ఐశ్వర్యం కలుగుతాయి. భక్తులను సకలసంపూర్ణునిగా అనుగ్రహిస్తుంది ఈ తల్లి. బుద్ధి జ్ఞానాలను ఈ తల్లి వరంగా ఇస్తుంది. పరిపూర్ణ భక్తితో తనను కొలిచిన భక్తుల పోషణభారం ఆమె వహిస్తుందని ఆర్షవాక్యం." "ఓం హ్రీం శ్రీం క్లీం ఓం నమో భగత్యన్నపూర్ణేశి మమాభిలాషిత మహిదేవ్యన్నం స్వాహా"

శ్రీ శంకరాచార్య విరచిత

శ్రీ అన్నపూర్ణా స్తోత్రమ్

01. నిత్యానందకరీ వరాభయకరీ సౌందర్య రత్నాకరీ।
నిర్ధూతాఖిల ఘోర పావనకరీ ప్రత్యక్ష మాహేశ్వరీ।
ప్రాలేయాచల వంశ పావనకరీ కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥

నిత్యమైన ఆనందము నిచ్చుదానవు, వరములను - అభయమును ప్రసాదించు దానవు, సముద్రమంత సౌందర్యము కలదానవు, ఘోరమైన పాపముల నన్నిటినీ కడిగి వేయుదానవు, హిమవంతుని వంశమును పవిత్రము చేయుదానవు, కాశీ పట్టణమునకు రాణివి, దయామయివి, తల్లివి, అన్నపూర్ణేశ్వరివి అగు నీవు బిక్షపెట్టుము.

02. నానా రత్న విచిత్ర భూషణకరీ హేమాంబరాడంబరీ।
ముక్తాహార విలంబమాన విలసత్(ద్)-వక్షోజ కుంభాంతరీ।
కాశ్మీరాగరు వాసితాంగ రుచిరా కాశీపురాధీశ్వరీ।
(వాసితా రుచికరీ)
భిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥

వివిధ రత్నములతో కూడిన విచిత్రాభరణములను ధరించినదానవు, బంగారు వస్త్రములను కట్టుకున్న దానవు, వక్షస్థలముపై ప్రకాశించు ముత్యాల హారములు ధరించిన దానవు, కుంకుమ - అగురులు పూసుకొనుటచే సువాసనలు వెదజల్లు శరీరము కలదానవు, కాశీ పట్టణమునకు రాణివి, దయామయివి, తల్లివి, అన్నపూర్ణేశ్వరివి అగు నీవు బిక్షపెట్టుము.

03. యోగానందకరీ రిపుక్షయకరీ ధర్మైక్య(ధర్మార్థ) నిష్ఠాకరీ।
చంద్రార్కానల భాసమాన లహరీ త్రైలోక్య రక్షాకరీ।
సర్వైశ్వర్యకరీ తపః ఫలకరీ కాశీపురాధీశ్వరీ।
(సర్వైశ్వర్య సమస్త వాంఛితకరీ)
భిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥

యోగముచే పొందు ఆనందమును కలిగించుదానవు, శత్రువులను నాశనము చేయు దానవు, ధర్మనిష్టను ఏర్పరచుదానవు, చంద్రుడు - సూర్యుడు - అగ్నులతో సమానమైన కాంతి ప్రవాహమైనదానవు, మూడు లోకములను రక్షించుదానవు, సమస్త ఐశ్వర్యములను ప్రసాదించుదానవు, తపస్సులకు ఫలమునిచ్చుదానవు, కాశీ పట్టణమునకు రాణివి, దయామయివి, తల్లివి, అన్నపూర్ణేశ్వరివి అగు నీవు బిక్షపెట్టుము.

04. కైలాసాచల కందరాలయకరీ గౌరీ-హ్యుమాశాంకరీ।
కౌమారీ నిగమార్థ-గోచరకరీ-హ్యోంకార-బీజాక్షరీ।
మోక్షద్వార-కవాటపాటనకరీ కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥

కైలాస పర్వత గుహయందుండు దానవు, తెల్లని దానవు, ఉమాదేవివి, శంకరుని భార్యవు, కుమారివి, వేదార్థమును భోదించు దానవు, ఓంకార బీజాక్షర స్వరూపము కలదానవు, మోక్షద్వారపు తలుపులను తెరచెడి దానవు, కాశీ పట్టణమునకు రాణివి, దయామయివి, తల్లివి, అన్నపూర్ణేశ్వరివి అగు నీవు బిక్షపెట్టుము.

05. దృశ్యాదృశ్య-విభూతి-వాహనకరీ బ్రహ్మాండ-భాండోదరీ।
లీలా-నాటక-సూత్ర-ఖేలనకరీ విజ్ఞాన-దీపాంకురీ।
శ్రీవిశ్వేశమనః-ప్రసాదనకరీ కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥

కనబడీ కనబడని మహిమలు కలదానవు, గర్భమునందు బ్రహ్మాండములను మోయుచున్న దానవు, లీలానాటకమునకు సూత్రధారివి, విజ్ఞాన దీపమును వెలిగించుదానవు, పరమేశ్వరుని ఆనందింపచేయుదానవు, కాశీ పట్టణమునకు రాణివి, దయామయివి, తల్లివి, అన్నపూర్ణేశ్వరివి అగు నీవు బిక్షపెట్టుము.

06. ఉర్వీసర్వజయేశ్వరీ జయకరీ మాతా కృపాసాగరీ।
వేణీ-నీలసమాన-కుంతలధరీ నిత్యాన్న-దానేశ్వరీ।
సాక్షాన్మోక్షకరీ సదా శుభకరీ (విశ్వేశ్వరీ శ్రీధరీ)కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥

భూమి యందలి సమస్త జనులకు నాయకురాలవు, విజయమునిచ్చుదానవు, తల్లివి, దయాసముద్రమైన దానవు, స్త్రీమూర్తివి, నల్లని కురులు కలదానవు, నిత్యము అన్నదానము చేయుదానవు, సాక్షాత్తుగా మోక్షము నిచ్చుదానవు, ఎల్లప్పుడు శుభమును కలిగించు దానవు, కాశీ పట్టణమునకు రాణివి, దయామయివి, తల్లివి, అన్నపూర్ణేశ్వరివి అగు నీవు బిక్షపెట్టుము.

07. ఆదిక్షాంత-సమస్తవర్ణనకరీ శంభో స్త్రిభావాకరీ।
కాశ్మీర త్రిపురేశ్వరీ త్రినయని విశ్వేశ్వరీ శర్వరీ।
(కాశ్మీరాత్రిజలేశ్వరీ త్రిలహరీ నిత్యాంకురా శర్వరీ। కామాకాంక్షకరీ జనోదయకరీ కాశీపురాధీశ్వరీ)
స్వర్గద్వార-కవాట-పాటనకరీ కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥

"అ" కారము మొదలు "క్ష" కారము వరకు ఉన్న అక్షరముల సముదాయమైన దానవు, పరమేశ్వరునకు ప్రియురాలవు, శంకరుని భార్యవు, కాశ్మీర త్రిపురేశ్వరివి, మూడు కన్నులు కలదానవు, కాశీ పట్టణమునకు రాణివి, దయామయివి, తల్లివి, అన్నపూర్ణేశ్వరివి అగు నీవు బిక్షపెట్టుము.

08. దేవీ సర్వవిచిత్ర-రత్నరు(ర)చితా దాక్షాయణీ సుందరీ।
వామా(మే)-స్వాదుపయోధరీ ప్రియకరీ సౌభాగ్యమాహేశ్వరీ।
(వామ స్వాదు పయోధరా ప్రియకరీ సౌభాగ్య మాహేశ్వరీ।)
భక్తాభీష్టకరీ సదా శుభకరీ కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥

దేవివి, విచిత్రములైన సర్వరత్నములతో అలంకరింప బడినదానవు, దక్షుని కుమార్తెవు, సుందరివి, యువతివి, మధురమైన పాలిండ్లు కలదానవు,

ప్రియమునిచ్చుదానవు, కాశీ పట్టణమునకు రాణివి, దయామయివి, తల్లివి, అన్నపూర్ణేశ్వరివి అగు నీవు బిక్షపెట్టుము.

09. చంద్రార్కానల-కోటికోటి-సదృశీ చంద్రాంశు-బింబాధరీ।
చంద్రార్కాగ్ని-సమాన-కుండల-ధరీ చంద్రార్క-వర్ణేశ్వరీ।
మాలా-పుస్తక-పాశసాంకుశధరీ కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥

కోట్లాది చంద్రులు, సూర్యులు, అగ్నులతో సమానముగా ప్రకాశించుదానవు, సూర్యబింబము వలే ఎర్రనైన క్రింది పెదవి కలదానవు, చంద్రుడు, సూర్యుడు, అగ్నుల వలే ప్రకాశించు కుండలములు ధరించిన దానవు, చంద్రుడు, సూర్యుడు వంటి వర్ణము కలదానవు, మాల - పుస్తకము - పాశము - అంకుశము చేతులయందున్నదానవు. కాశీ పట్టణమునకు రాణివి, దయామయివి, తల్లివి, అన్నపూర్ణేశ్వరివి అగు నీవు బిక్షపెట్టుము.

10. క్షత్రత్రాణకరీ మహాభయకరీ మాతా కృపాసాగరీ।
సర్వానందకరీ(సాక్షాన్మోక్షకరీ) సదా శివకరీ విశ్వేశ్వరీ శ్రీధరీ।
దక్షాక్రందకరీ నిరామయకరీ కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥

వీరులను రక్షించుదానవు, మహాభయంకరివి, తల్లివి, దయా సముద్రమైన దానవు, అందరికీ ఆనందము కల్గించు దానవు, ఎల్లప్పుడు శుభము కల్గించు దానవు, విశ్వమునకు రాణివి, శోభిల్లుదానవు, దక్షప్రజాపతికి (యాగనాశనము ద్వారా) దుఃఖమును కల్గించుదానవు, సుఖము నిచ్చుదానవు, కాశీ పట్టణమునకు రాణివి, దయామయివి, తల్లివి, అన్నపూర్ణేశ్వరివి అగు నీవు బిక్షపెట్టుము.

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

11. అన్నపూర్ణే సదాపూర్ణే శంకర-ప్రాణవల్లభే।
జ్ఞాన-వైరాగ్య-సిద్ధ్యర్థం భిక్షాం దేహి చ పార్వతీ॥

ఓ అన్నపూర్ణా! ఎల్లప్పుడు పూర్ణముగా ఉండు తల్లి. శంకరుని ప్రాణవల్లభురాలా! పార్వతీ! జ్ఞానము - వైరాగ్యము సిద్ధించుటకు భిక్షపెట్టుము.

12. మాతా చ పార్వతీదేవీ పితా దేవో మహేశ్వరః।
బాంధవాః శివభక్తాశ్చ స్వదేశో భువనత్రయమ్।

తల్లి పార్వతీదేవి. తండ్రి పరమేశ్వరుడు. బంధువులు శివభక్తులు. మూడు లోకములు స్వదేశము.

13. సర్వ-మంగల-మాంగల్యే శివే సర్వార్థ-సాధికే।
శరణ్యే త్ర్యంబకే గౌరి నారాయణి నమోస్తుతే॥

ఇతి శ్రీ అన్నపూర్ణేశ్వరీ స్తోత్రమ్ సంపూర్ణమ్

- - - = - - -



కాశీలోని బంగారు అన్నపూర్ణాదేవి

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)

Kiron Type Institute